"మీవాణ్ణి అడగొద్దూ?" అన్నాడు ప్రకాశం.

"మావాడి సంగతి నాకు తెలీదుట్రా? వాడు ఒప్పుకుంటాడు. మాటవరసగాఅడుగు తానసుకో, వాడొప్పుకుంటాడు. నీకు సందేహం అక్కర్లేదు."

"సరే, నేనువెళ్ళి ఉత్తరం రాస్తాలే." అన్నాడు ప్రకాశం.

ఇంటికి చేరుకున్నాక ప్రకాశం లక్ష్మితో వెంకట్రావు విషయం చెప్పాడు.

"వాను లోఫరు. వెంకట్రావు ప్రయోజకుడు. ఏ ఒక్క విషయంలోనూ వాళ్ళని పోల్చటానికి లేదు. పట్టాభి చిన్ననాటి అభిమానం కొద్దీ ఈపెళ్ళికి ఒప్పుకున్నాడుగాని మరెవ్వడూ ఒప్పుకోడు. ఈ ఇరవై ఏళ్ళలో నాకు అదృష్టమంటూ ఎదురయింది యిప్పుడే!" అని కూతురికి చెప్పాడు.


"నీకూ అమ్మకూ ఇష్టమైతేచెయ్యండి." అన్నది లక్ష్మి. తనకిష్టమేనని అపిల్ల తన నోటిమీదుగా అననేలేదు.

లక్ష్మికీ వెంకట్రావుకూ పెళ్ళి జరిగింది. లక్ష్మి మనసులో ఆనందం ఏమీలేదు. ఏదో దూరవుగొంతు "ఈ రహస్యం ఎవరితోనూ చెప్పవుగదూ?" అని తలలో మెదులుతూనే ఉంది.

వెంకట్రావు యోగ్యుడూ, ప్రయోజకుడూ, అందగాడుకావచ్చు. కాని అతనిలో లక్ష్మికి రొమాన్స్ ఏమీలేదు. అతను లక్ష్మికి కోరి తెచ్చుకున్న మొగుడుకాడు. సులువుగా దొరికినవాడు. అతనెంతో వీధుల్లోకొల్లే వందలాది యువకులూ అంతే ఆమె ప్రాణానికి. వాళ్ళలో వెంకట్రావుకున్న అందమైన వాళ్ళూ, ఇంకా పెద్దఉద్యోగాలు చేస్తున్నవారూ ఉండరా? వాళ్ళకు ఇతను తీసికట్టే!

వెంకట్రావుతో సంసారం చెయ్యటం ఆరంభించిన తరవాత అతనికి ఆమె జీవితంలో ఒక ప్రత్యేకస్థానం లభిస్తుంది. పరిస్థితుల ప్రోద్బలంచేత ఆమె అతని కష్టసుఖాలు పంచుకోవటం జరుగుతుంది. రైల్లో కొద్ది గంటలసేపు కలిసిన వాళ్ళమధ్యకూడా ఏదో అనుబంధం ఏర్పడుతుంది. అందులో ఏమీలేదు. బతికున్నన్నాళ్లూ లక్ష్మి వెంకట్రావును ఇతరులతో పోల్చి అతనిలో లేని సుగుణాలను ఇతరులలో చూస్తూనే ఉంటుంది.

లక్ష్మి అంతగా మంచి సాహిత్యం చదివినది కాకపోవటంవల్లా తల్లి ప్రభావానికి మాత్రమే గురికావటంవల్లా, ప్రణయమూ ప్రేమా అనేవి పునాదిగా లేనిపెళ్ళి చేసుకోవటంవల్లా తన తల్లి రెండు దశాబ్దాల క్రితం తొక్కిన మార్గాన్నే తానూ అడుగు పెట్టింది. దేశంలో లక్షోప లక్షలుగా ఆడపిల్లలు ఇదే పద్ధతిలో సంసారంలో అడుగు పెడుతున్నారు గనక లక్ష్మితో ప్రత్యేకత ఏమీలేదు. □□■









# వేణు—గానలోలుడు

అందరికీ గొంతు చిన్నతనంలో సన్నగా వుంటుంది. పెద్దవుతున్న కొద్దీ మొద్దుబారి, "బాస్" అధికమౌతూవుంటుంది. కాని, కొందరికి వయసు హెచ్చుతున్నా "బాస్" హెచ్చదు. పైపెచ్చు మరీ సన్నబడడం కూడా కద్దు. ఈ కొందరి జాబితాలోకే చేరతారు మన వేణు.

వీరు సంగీతకారులే కాక, గాయకులు కూడా. వేణుగారి శారీరం వేణు నాదంలా, వెన్నలా మృదువుగా, వెన్నెలలా హాయిగా వుంటుంది. కలకంఠులతో వీరు ద్వంద్వగీతి పాడితే, ఏ గొంతు ఎవరిదో తేలికగా పోల్చుకోగలగడం తేలికైన పనిగాదు. "దీక్ష" చిత్రంలో కుర్రాడైన "గోపీ"కి గొంతిచ్చి పాడినది వీరే. ఎంతచక్కగా "మాచ్" అయిందో మనమందరం యెరుగుదుం. 'ఏమౌతుందో' "మనుషులంటే వీళ్ళేనా" పాటలలోని వీరి సుతి మెత్తని గాత్ర మాధుర్యాన్ని మరువగలమా? గొంతువలెనే, వీరి హృదయంకూడా మృదువైనది.

వీరి హాబీలలో ముఖ్యమైనది ఇంగ్లీషు, హిందీ చిత్రాలుచూడ్డం, నౌషద్ సంగీతం యిస్తే చాలు, ప్రథమశ్రేణికి చెందిన చెత్త చిత్రమైనా సరే చూసి ఆనందించి మరీ చక్కా వస్తారు. మరో ముఖ్యమైన హాబీ 'పియానో' వాయించుకోవడం. పియానో అంటే పిచ్చి. వేణు వివిధ వాద్యప్రవీణులు. హార్మోనియం, పియానో, సితార్, గితార్, దిల్‌రుదా, మేండొలిన్, ఎకార్డియన్, ఫ్లూట్, చెల్లో, వుడోఫోన్, జలతరంగిణి, హేమండ్ అర్గన్ అదిగాగల పదిపదిహేనువాయిద్యాల్లో ప్రావీణ్యం సంపాయించారు. హార్మోనియాన్ని మాష్టర్ చేశారు. వీరి హర్మోనియం వాయిద్యంలో జిలుగుల రవ్వలు తులుకుతూ పలుకుతాయి, కనకనే పాటలకి వరసలు కూర్చేటప్పుడు, పాటలలోని మాటలలోని అక్షరానికి అక్షరానికి మధ్య

## పి. బి. శ్రీనివాస్